## రేర్ ఎర్త్ హబ్‌కు ఉత్తరాంధ్ర.. మాగ్నెట్ తయారీకి నెల్లూరు!



(మొదటి పేజీ తరువాయి)

గిరెడ్మెట్ సంస్థ జాతీయ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేసే కేంద్రంగా పనిచేయడంతో పాటు అంతర్జాతీయ సహకారాల ద్వారా కూడా తన ప్రభావాన్ని విస్తరించుకుంటోంది. మాస్కోలోని ప్రత్యేక ప్రయోగశాలలు, పైలట్ స్థాయి పరీక్షా సౌకర్యాలు, డిజైన్ కేంద్రాలు =శీయ్‌శీఎ విస్తృత పారిశ్రామిక నెట్‌వర్క్‌తో అనుసంధానమై పనిచేయడం వల్ల ఈ సంస్థ పరిశోధనతో పాటు పారిశ్రామిక అమలు సామర్థ్యం కలిగిఉంది. ముఖ్యంగా కీలక ఖనిజాలు, బ్యాటరీ రీసైక్లింగ్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్, అధునాతన పదార్థాల అభివృద్ధి వంటి రంగాల్లో భారతదేశంతో భాగస్వామ్య అవకాశాలు పెరుగుతున్నాయి.

## అణు విజ్ఞాన ప్రపంచంలో లోకేష్



(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా నిలుస్తోన్న ఈ మ్యూజియంను 80 దేశాలకు పైగా చెందిన 35 లక్షల మందికిపైగా సందర్శించినట్టు నిర్వాహకులు లోకేష్‌కు వివరించారు. ఒకేసారి 2,100 మంది వరకు సందర్శకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంది. మాస్కో ప్రభుత్వం, Rosatom స్టేట్ కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మ్యూజియం అణుశక్తి చరిత్రను మాత్రమే కాకుండా, శాంతిపూర్వక అణు వినియోగ విజయాలను కూడా సమగ్రంగా పరిచయం చేస్తోంది.

## రైతుకు సకాలంలో ఎరువు




(మొదటి పేజీ తరువాయి)

కృత్రిమ డిమాండ్, ఎరువుల మళ్లింపు, రైతుల్లో అనవసర ఆందోళనలను అరికట్టాలని ఆదేశించారు. వివిధ పంటలకు అవసరమైన ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పంటల సరళి, అంచనా డిమాండ్ ఆధారంగా మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని సూచించారు. గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణ, కాకినాడ జిల్లాల్లో పైలేట్ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం తయారు చేసినటువంటి ఎఫ్ ఎఫ్ ఎస్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, మిగతా 26 జిల్లాల్లో ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు జరుగుతుందని వెల్లడించారు. ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

సీఎం కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ ఎరువుల మళ్లింపును అరికట్టేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ విశ్లేషణాత్మక నివేదికలు సమర్పించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి రియల్‌టైమ్ గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాల మధ్య ఉత్తమ విధానాలను పంచుకుంటూ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు పారదర్శక, వేగవంతమైన ఎరువుల పంపిణీని నిర్ధారించాలని అన్ని జిల్లాల అధికారులకు సమావేశం ముగింపులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ ఏపీఎఐఎంఎస్ 2.0 అభివృద్ధి పురోగతి, జిల్లాల సన్నద్ధతపై వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కేలు) లాగిన్ వివరాలు అందజేసినట్లు తెలిపారు. ఖరీఫ్–2025 ఈ–క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎరువుల రిటైలర్లు, పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన రిటైలర్ల ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సాధారణ ఎరువుల సిఫార్సుల ఆధారంగానే ఎరువుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.

## వక్ఫ్ ఆస్తులకు డిజిటల్ కవచం



**అమరావతి(జర్నలిస్ట్ పైల్)**: ఉమీద్ సెంట్రల్ పోర్టల్ అదనపు 6 నెలల గడువు జూన్ 6 తో ముగిసిందని, పోర్టల్ లో వక్ఫ్ ఆస్తుల నమోదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఘన విజయాన్ని సాధించిందని చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గడువు ముగిసింది పాత వక్ఫ్ ఆస్తుల నమోదుకేనని నూతన రిజిస్ట్రేషన్ లకు పోర్టల్ అందుబాటులోనే ఉంటుందని తెలిపారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రాష్ట్రంలోని 4,711 వక్ఫ్ సంస్థల నమోదుతో ప్రారంభమైన ఈ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు, సర్వర్ అంతరాయాలు, రికార్డుల కొరత, అంతర్రాష్ట్ర ఆస్తుల వివరాల సేకరణ వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ప్రత్యేక కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయగలిగామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని మొదటి సర్వే వక్ఫ్ ఆస్తుల వివరాలను 100 శాతం నమోదు పూర్తి చేయడంతో పాటు, రెండవ సర్వేలో గుర్తించి ప్రభుత్వం నుంచి అందిన ఆస్తుల వివరాలను కూడా 100 శాతం ఉమీద్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశామని తెలిపారు. విస్తృత స్థాయిలో నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సమీక్ష సమావేశాల ఫలితంగా మొదట నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించి మొత్తం 8,681 వక్ఫ్ సంస్థలు మరియు 82,567.06 ఎకరాల వక్ఫ్ ఆస్తులను ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అందించిన సహకారం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి షేక్ అబ్దుల్ అజీజ్ కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు. వక్ఫ్ ఆస్తులపై సమగ్ర డిజిటల్ డేటాబేస్ ఏర్పడటం ద్వారా ఆక్రమణల నివారణ, ఆస్తుల రక్షణ, ఆదాయ వృద్ధి, పారదర్శక పరిపాలనకు బలమైన పునాది ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆడిటర్లు, ముతవల్లీలు, నిర్వహణ కమిటీలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సత్యకుమార్ నేతృత్వంలో యోగాంధ్రకు జోష్

(మొదటి పేజీ తరువాయి)

అందరూ ముందుకు రావాలి' అని పిలుపునిచ్చారు. 'లేపాక్షి' కార్యక్రమానికి కొనసాగింపుగా ఎంపికచేసిన 5 జిల్లాల్లోనూ యోగాసనాల కార్యక్రమాలు కొనసాగాయి. అన్ని రకాల వయస్సుల వారు ఈ కార్యక్రమాల్లో ఆనందోత్సహాల మధ్య పాల్గొంటున్నారు. కోటి మందిని యోగాసనాల కార్యక్రమాల్లో భాగస్వాములు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. యోగాంధ్ర పోర్టల్ ద్వారా తొలి రోజు 25,000 మంది పేర్లు నమోదు చేసుకున్నారు పేర్ల నమోదు రానున్న రోజుల్లో మరింత ఊపందుకోనుంది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ ప్రకటన జారీ చేశారు



**5,992 మందికి శిక్షణ పూర్తి** : రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుంచి ఆదివారం వరకు యోగా మాస్టర్ల ట్రైనర్లు 5,922 మంది కిందటేడు మాదిరిగానే పేర్లు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో శిక్షణ పొందారు. వీరిలోని సీనియర్ మాస్టర్ల ట్రైనర్ల ఆధ్వర్యంలోనే ఆదివారం నుంచి కొత్త వారికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 2.5 లక్షల మందికి ఈ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వీరిలో ఆదివారంనాడు 50,752 మంది యోగా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ పొందారు. ఈ కేటగిరిలోని వారికి 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయి.

**జిల్లాల్లో జరిగిన కార్యక్రమాలు:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి ఆలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా జరిగిన రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమంలో 1,952, కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో 625, కృష్ణా జిల్లా మంగినపూడి బీచ్ లో 758, తిరుపతిలోని ఎస్వీ జూ పార్కు ఆవరణలో 2,150, మంది చొప్పున పాల్గొన్న యోగాసనాల కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

**విజయవాడ, అమలాపురంలో థీమ్ బేస్డ్ యోగాసన కార్యక్రమాలు** : ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జరిగిన ఇతివృత్త ఆధారిత యోగా (థీమ్ బేస్డ్) కార్యక్రమంలో 1,000 మంది పోలీసులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అమలాపురంలో జరిగిన కార్యక్రమానికి 845 మంది రైతుల హాజరయ్యారు.

**మొదలైన పోటీలు...** : రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం 253 గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా 'యోగాసనాలు' ప్రాధాన్యంపై నిర్వహించిన నిర్వహించిన పోటీల్లో 1700 మంది పాల్గొన్నారు. యోగ పై రకరకాల ఇతివృత్తాలతో 13 రోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయి. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు జిల్లా అధికారులకు పంపిన ఆదేశాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా యోగాసన కార్యక్రమాలను జరపాలని వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.. అలాగే...

ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లకు ఆదేశాలు పంపారు. ఈ నెల 20వ తేదీ వరక ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వైద్య విద్యార్థులను యోగాసన కార్యక్రమాల్లో మమేకం చేయాలని పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో ఓ కో–ఆర్డినేటర్ ద్వారా ఈ కార్యక్రమాల పర్యవేక్షణ జరగాలని, నిర్వహణ వివరాలతో ఈ నెల 22వ తేదీ నివేదించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# గోల్డెన్ అవర్‌లో జీవనరేఖగా 108

(మొదటి పేజీ తరువాయి)

వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా 2025 జూన్ నుంచి 2026 మే వరకు రాష్ట్రవ్యాప్తంగా 7,78,799 అత్యవసర కేసులకు 108 సిబ్బంది తక్షణ స్పందన అందించారు.

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, గుండెపోటు బాధితులు, గర్భిణులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి 108 సేవలు సంజీవనిలా మారాయి. ఏడాది కాలంలో 1,13,764 రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో వైద్య సహాయం అందించగా, 1,05,786 మంది గర్భిణులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించారు. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న 97,118 మందికి కూడా సకాలంలో సేవలు అందాయి.



ముఖ్యంగా గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో 108 సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి. 45,951 గుండెజబ్బుల కేసుల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రులకు తరలించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడగలిగారు. ఈఎంటీల సమయస్ఫూర్తి, నైపుణ్యం, సేవా దృక్పథం అత్యవసర వైద్య సేవల్లో కీలకంగా మారింది.

మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు 108 అంబులెన్స్ సేవల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు 24 గంటలూ అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేశారు.

ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల 108 సేవలు రాష్ట్ర ప్రజలకు నమ్మకమైన అత్యవసర వైద్య సహాయ వ్యవస్థగా నిలుస్తున్నాయి. మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యవేక్షణలో వైద్య రంగంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్-2026కు రంగం సిద్ధం

- **జూన్ 9 నుంచి విశాఖ, కడప, మంగళగిరిలో మ్యాచ్‌లు**
- **యువ క్రికెటర్ల ప్రతిభకు ఏపీఎల్ గొప్ప వేదిక**

**విజయవాడ (జర్నలిస్ట్ పైల్)** : ఆంధ్రప్రదేశ్ క్రికెట్ చరిత్రలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)–2026కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూన్ 9 నుంచి 30 వరకు జరిగే ఈ టోర్నీ విశాఖపట్నం, కడప, మంగళగిరి వేదికలుగా జరగనుంది.

విజయవాడలోని ఏసీఏ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి టోర్నీ వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది ఏపీఎల్‌ను మూడు నగరాల్లో నిర్వహిస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు చేరువ చేస్తున్నామని తెలిపారు.

జూన్ 9 నుంచి 14 వరకు విశాఖపట్నంలో, జూన్ 17 నుంచి 21 వరకు కడపలో, జూన్ 24 నుంచి 30 వరకు మంగళగిరిలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. సెమీఫైనల్స్, ఫైనల్ పోటీలు కూడా మంగళగిరి వేదికగా జరగనున్నాయి. మొత్తం ఏడు జట్లు పాల్గొనే ఈ టోర్నీని అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు ఏసీఏ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.




ఏపీఎల్ రాష్ట్రంలోని యువ క్రికెటర్లకు తమ ప్రతిభను నిరూపించుకునే అరుదైన అవకాశంగా మారిందని ఏసీఏ ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఉన్న ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. గుంటూరుకు చెందిన యువ క్రికెటర్ రషీద్ ఇండియా–ఏ జట్టులో చోటు సంపాదించడం రాష్ట్ర క్రికెట్ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ముందుగానే విద్యాసంస్థలకు అందించి విద్యార్థులు ప్రత్యక్షంగా పోటీలను వీక్షించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

విశాఖపట్నం, కడప, మంగళగిరి వేదికల్లో ఆధునిక సదుపాయాలతో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరిగే పోటీలు ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయి. భవిష్యత్తులో మంగళగిరిని రాష్ట్ర క్రికెట్‌కు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఏపీఎల్‌ను కేవలం క్రికెట్ టోర్నీగానే కాకుండా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తోలుబొమ్మలాట, కోలాటం, జానపద కళారూపాలు, సంగీత కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏపీఎల్–2026 మ్యాచ్‌లు జియో స్టార్ స్పోర్ట్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు క్రికెట్ అభిమానులు ఈ పోటీలను వీక్షించే అవకాశం కల్పించారు.

రాష్ట్ర క్రీడా ప్రతిభను వెలికితీసే వేదికగా ఏపీఎల్ ఎదుగుతోందని ఏసీఏ ప్రతినిధులు పేర్కొన్నారు. యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను క్రికెట్‌లో ముందంజలో నిలిపేందుకు ఈ టోర్నీ దోహదపడుతుందని తెలిపారు. మూడు నగరాలు, ఏడు జట్లు, వేలాది అభిమానులతో ఏపీఎల్–2026 రాష్ట్ర క్రీడా రంగంలో మరో మైలురాయిగా నిలవనుంది.

## ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి ఫిట్‌నెస్ మంత్రం




**రాజమహేంద్రవరం(జర్నలిస్ట్ పైల్)** : ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం రాజమహేంద్రవరంలో 'స్ప్రింట్ ఆన్ ఫిట్‌నెస్ స్టూడియో' ఆధ్వర్యంలో నిర్వహించిన 5ఖ అవేర్‌నెస్ రన్ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో యువత, క్రీడాభిమానులు, మహిళలు మరియు ఫిట్‌నెస్ ప్రియులు వందలాదిగా తరలివచ్చి అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కేవలం జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా.. యువతలో సరికొత్త జోష్ నింపేలా స్వయంగా టీషర్ట్ ధరించి వారితో కలిసి రన్నింగ్ చేశారు. మంత్రి ఉత్సాహంగా పరుగెత్తడం చూసి రన్నర్స్ మరియు స్థానికులు కేరింతలు కొట్టారు. పరుగు ముగిసిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత, క్రీడాకారులు ఆసక్తి ప్రదర్శించారు. మంత్రి కూడా ఎంతో సరళంగా అందరితో కలిసి నవ్వుతూ సెల్ఫీలు ఇస్తూ వారిని అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడితో కూడిన జీవనశైలి వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు, ముఖ్యంగా ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇటువంటి అవేర్‌నెస్ రన్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువతతో పాటు ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కనీసం గంట సమయాన్ని ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇటువంటి అద్భుతమైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, రాజమహేంద్రవరం ప్రజల్లో హెల్త్ అవేర్‌నెస్ కల్పించిన 'స్ప్రింట్ ఆన్ ఫిట్‌నెస్ స్టూడియో' నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ధ్యేయం

- **గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని,ఎమ్మెల్యే రామాంజనేయులు**
- **గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలన**
- **2017-18లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.250 కోట్లతో ప్రాజెక్టుకు ఆమోదం**

**కాకుమాను (జర్నలిస్ట్ పైల్ )**:గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ పనుల పురోగతిని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్, స్థానిక శాసనసభ్యులు డా బూర్ల రామాంజనేయులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుంటూరు ఛానల్ 1972లో నిర్మించబడిన కీలక సాగునీటి ప్రాజెక్టు. కృష్ణా నది జలాలను ఈ ప్రాంతానికి అందిస్తూ తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు .ప్రస్తుతం 47 కిలోమీటర్ల పొడవుతో, 600 క్యూసెక్కుల సామర్థ్యంతో సుమారు 27 వేల ఎకరాలకు ఈ ఛానల్ ద్వారా ప్రయోజనం కలుగుతోందన్నారు .పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ అత్యవసరంగా మారిందన్నారు. పాత కల్వర్టులు, గేట్లు, వంతెనలు శిథిలావస్థకు చేరడం, మురుగునీరు కాలువలో కలవడం వంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2017–18లోనే ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతను గుర్తించి రూ. 250 కోట్లతో ఆమోదం తెలిపారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు పరిహారం అందించే చర్యలు చేపట్టామని తెలిపారు .లఇప్పటివరకు భూసేకరణ పరిహారంగా రూ. 28 కోట్లకు పైగా రైతులకు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టు ఆలస్యం కాకుండా, భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో వెంటనే కాలువ పనులు ప్రారంభించాలనిం నిర్ణయించామన్నారు.



కొత్త టెండర్ల వల్ల ఆలస్యం, వ్యయ భారం పెరగకుండా పాత ఒప్పందాల ప్రకారమే పనులు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

వచ్చే రెండేళ్లలో ఈ ప్రాజెక్టును ఒక నిర్దిష్ట దశకు తీసుకెళ్లాలన్నది తమ సంకల్పం అన్నారు.

రైతులు సూచించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని కాలువ తవ్వకాల సమయంలో తీసిన మట్టి మళ్లీ వర్షాలతో కాలువలోకి చేరకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. కాలువ గట్టు నిర్మాణం వల్ల రైతుల పొలాల్లో నిల్వ నీటి పారుదల సమస్యలు తలెత్తకుండా అవసరమైన డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలని సూచించారు. కల్వర్టులు, రహదారులు, యాక్సెస్ మార్గాలపై రైతులకు పూర్తి సమాచారం అందించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవసరమైతే అదనపు అంచనాలు రూపొందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తామన్నారు .కాలువ తవ్వకాల నుంచి వచ్చిన మట్టి స్థానిక రైతుల అవసరాలకే ఉపయోగపడాలన్నారు . ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు తరలించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతుల ఎన్నో ఏళ్ల కల. ఆ కలను సాకారం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ, గుంటూరు ఛానల్ ఆధునికీకరణ పనులను నిరంతరంగా ముందుకు తీసుకెళ్లి రైతులకు పూర్తి ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతాంగ అభ్యున్నతికి, సాగునీటి వనరుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ పూర్తయితే గుంటూరు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందన్నారు . కాలువల సామర్థ్యం పెరగడంతో చివరి ఆయకట్టు రైతులకు కూడా సమయానికి నీరు అందనుందన్నారు . దీంతో పంటల దిగుబడులు పెరగడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడనుందని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టు పనులు నేడు కూటమి ప్రభుత్వంలో సాకారమవుతుందన్నారు . రైతుల కడుపును కొట్టేది జగన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకునేది చంద్రబాబు ప్రభుత్వం అని అన్నారు. ఈ సందర్భంగా భూములిచ్చిన రైతులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు , డీసీ చైర్మన్ అయినపూడి నాగేశ్వరరావు , డీసీ చైర్మన్ కల్లూరి కుసుమ , ఏపీ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై అవగాహన... ఇందిరమ్మ చీరల పంపిణీ



రాయికల్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శ?శనివారం 5వ వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు త్వరలో ప్రవేశపెట్టనున్న పథకాల వివరాలను ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కునారపు మానస భూమేష్, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ వెంకట్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజనగర్ తండా నుంచి రాయికల్‌కు నాటుసారాయి తరలింపు.. మహిళ పట్టివేత



రాయికల్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : రాయికల్ మండలం రాజనగర్ తండాకు చెందిన బాణా వత్ సరిత ద్విచక్ర నాటు సారా యిని రాజనగర్ తండా నుంచి రాయికల్‌కు సరఫరా చేస్తుండగా జగిత్యాల ఎక్సైజ్ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం రాయికల్ వద్ద పట్టుకున్నారు.ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో బాణావత్ సరిత వద్ద నుంచి 6 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని, రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం రాయికల్ తహసీల్దార్ నాగార్జున ఎదుట హాజరుపరచగా,రూ.1 లక్ష బైండ్ ఓవర్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ,రాయికల్ మండలంలో గుడుంబా విక్రయాలు, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక వంటి ముడి పదార్థాలను విక్రయించే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై స్వప్నతో పాటు సిబ్బంది మంజుల, మహేందర్, వెంకటేష్ బాబు, సాయిలు పాల్గొన్నారు.

## ఒక్కరికి జైలు శిక్ష విధించిన జడ్జి.




పెద్దపల్లి, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 19 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపర్చాగా విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. మంజుల గారు బుద్దుల మధుకర్ S/శీ: పెద్ద శంకర్, వయస్సు: 27 సంవత్సరాలు, చిరునామ: రాసుల పల్లి, ఆదిలాబాద్, కు 04 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. మిగతా 18 మందికి రూ.19500/- లు జరిమానా విధించినట్లు తీర్పులో పేర్కొన్నారని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ వివరించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యం

-మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్




చౌటుప్పల్ డివిజన్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో వార్డు సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుం దని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో వార్డు స్థాయిలో ఈ సభలను నిర్వహిస్తోందని, ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, అభివృద్ధి సూచనలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురావాల ని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని నమోదు చేసి, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మహిళల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆమె, మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలోని "మహిళా అభివృద్ధి, సాధికారిక కేంద్రాలు (సీడీఈడబ్ల్యూ)" అందిస్తున్న కౌన్సెలింగ్ సేవలు అనేక కుటుంబాల్లో సఖ్యతను పెంపొందించి, అన్యోన్య దాంపత్య జీవనానికి దోహదపడుతున్నా యని అన్నారు. కుటుంబ విభేదాలను తగ్గించి, మహిళలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.జూన్ 10వ తేదీ వరకు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సభలు కొనసాగనున్నాయని, ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్, షీ టీం అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో ప్రజలు తమ సమస్యలను వివరించగా, అధికారులు వాటిని శ్రద్ధగా విని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారుప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, వార్డుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సభలో వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందింది

## యం.పి.బలారాం నాయక్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ.



కురవి, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : డోర్నకల్ నియోజక వర్గ జనరల్ సెక్రటరీ వెంపటి నరేష్ ఆధ్వర్యంలో మండలం లోని సూధనపల్లి గ్రామ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఎండ తీవ్రత దృష్ట్యా డోర్నకల్ నియోజకవర్గ మరియు కురవి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పని ప్రదేశంలోకి వెళ్లి ఐదు వందల మజ్జిగ (ప్యాకేట్స్)పంపిణీ చేశారు.ఉపాధి హామీ కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చాగంటి సందీప్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు,సూదనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న,సూదనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల సతీష్,కురవి మండల యూత్ అధ్యక్షులు డాక్టర్.దడిగల శరత్ కూమార్,కురవి ఆలయ ధర్మకర్త వెంపటి శ్రీను,కురవి మండల యూత్ ఉపాధ్య క్షులు,సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ కొర్ని అనిల్,మోదుగుల గూడెం గ్రామ యూత్ ఉపాధ్యక్షులు కందిపాటి వీరన్న, సూదనపల్లి గ్రామ వార్డు సభ్యులు లింగన్న ,శ్రీను,చందు, రవి, గంగాధర్,రాజు, షేక్ షరీఫ్,పాషా,ఉల్లోజి ఉపేందర్,అడుదల సాగర్,కొమ్ము ఎల్లయ్య,సాయి, గ్రామ కార్యదర్శి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,గ్రామ సిబ్బంది,కందికొండ కాంగ్రెస్ నాయకులు బత్తుల వీరన్న,తోట మహేష్,సూదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు

## కురవి మండలం సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట




కురవి, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : కురవి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూధనపల్లి ఈనెల మూడవ తారీకు నుంచి బడిబాటను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.ఈ పాఠశాలలో ఈ సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ క్లాసెస్ కూడా స్టార్ట్ అవుతున్నాయి కాబట్టి బడి బాటలో భాగంగా ప్రీ ప్రైమరీ లెవెల్ పిల్లలని కూడా జాయిన్ చేసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్ )అయిన శ్రీ ధరావత్ వెంకన్న కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైవేట్ బడి వద్దు- ప్రభుత్వ బడి ముద్దు అంటూ ప్రభుత్వ బడిలో ఉన్న ఉచిత సౌకర్యాల గురించి పేరెంట్స్ కు తెలియజేయడం జరిగింది. ఐదు సంవ త్సరాల పైబడిన పిల్లలు ఒకటవ తరగతి లోను, మూడు సంవ త్సరాలు దాటిన పిల్లలు ప్రీ ప్రైమరీ లో చేర్పించవలసిందిగా గ్రామ ప్రజలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, ఉప సర్పంచ్ వెంపటి విజయ్,తెలుగు ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కే. సారంగం ,ఏ .ప్రగతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అదుపుతప్పి బోల్తాపడిన వ్యాన్

-తప్పిన పెను ప్రమాదం



తాండూర్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : తాండూర్ మండల కేంద్రంలోని నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఆగ్రా నుంచి సిద్దిపేటకు ఆలుగడ్డల లోడ్‌తో వెళ్తున్న ఐచర్ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికుల కథనం ప్రకారం, వేగంగా వస్తున్న వ్యాన్ బంక్ ఎదురుగా నిలిచి ఉన్న లారీని ఢీకొట్టి పల్టీ కొట్టింది. ప్రమాద సమయంలో సమీపంలోనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ, వ్యాన్ దానిని తాకకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు.

## బీఆర్‌టీయూలోకి ఆటో కార్మికుల భారీ చేరికలు



తాండూర్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : తాండూర్ మండల ఆటో యూనియన్ నుంచి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) లోకి భారీగా చేరికలు జరిగాయి. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా ఆటో కార్మికుల కోసం అనునిత్యం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఈ చేరికలు జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రత్నం శ్రీనివాస్‌ను, మండల సలహాదారుగా అచ్చులాపూర్ ఆటో కార్మికుడు బండి చందును, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా శ్రీకాంత్‌ను, ప్రచార కార్యదర్శిగా పోశంను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హబీబ్ పాషా మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, బీఆర్‌టీయూలో చేరిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యేవరకు పోరాటం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టైనా హక్కులు సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఐకమత్యంగా పోరాడి హక్కులు సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఆటో కార్మికులు లింగమూర్తి, సాగర్, రేచిని ఆటో కార్మికుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

ఘన వ్యర్థాల నిర్వహనపై అవగాహన

సీజనల్ వ్యాధుల నివారణ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



మంథని, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రజల కోసం నాగులమ్మ దేవాలయం వద్ద, అలాగే 7, 8 అండ్ 9వ వార్డుల ప్రజల కోసం రావుల చెరువు కట్ట హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వార్డు సభలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భవిష్యత్‌లో సురక్షితమైన పర్యావరణం కోసం మొక్కల పెంపకం, త్రాగునీటి నిర్వహణ, రోడ్లు మరియు వీధి దీపాల సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక లు , మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, ఎల్లేంకి వంశీధర్ లు పాల్గొన్నారు.మంథని తహాశీల్దార్ అరిఫొద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి శంకరమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అంకిత్. ప్రజల ప్రాణ రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : గోదావరి వరదల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తదితర అధికారులతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు బోట్లు, నాటుపడవలు, లైఫ్ జాకెట్లు, తాడులు, టార్చ్‌లైట్లు, హ్యాండ్ మైకులు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలను ముంపు పరిస్థితులు ఏర్పడిన తర్వాత కాకుండా ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.గోదావరి నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వరద పరిస్థితులపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నంబర్లను సేకరించి సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు మండల, జిల్లా స్థాయిల్లో కూడా కంట్రోల్ రూములు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. 108 అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు, తేలు కాటు నివారణ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, డ్రెయిన్ల శుభ్రత, మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే సమయంలో ప్రజలు దాటకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల రక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని, పశువైద్య సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.73 అడుగుల వరకు గోదావరి వరదలు వచ్చినా ఎదుర్కొనే విధంగా అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాలు, రెస్క్యూ బృందాలు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఎఐ వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

సాంకేతిక మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలి

గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహణ

హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించిన నిర్వాహక కమిటీ




గజ్వేల్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఒ ఎఐ వర్క్‌షాప్'కు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు నేతృత్వంలోని కమిటీ శనివారం నర్సారెడ్డిని కలిసి ఆహ్వాన పోస్టర్ ను అందజేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలని సూచించారు. సరికొత్త టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో మరింత రాణించేందుకు ఈ వర్క్‌షాప్ ఒక అద్భుతమైన అవకాశమని కొనియాడారు. ఈ వినూత్న కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ల సంఘ భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి 'ఇండియన్ మిక్సింగ్' శ్రీను, కోశాధికారి అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారి మహేందర్‌తో పాటు మండల కమిటీ నిర్వాహకులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెరువు పనుల వేగాన్ని మరింత పెంచాలి

: జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ఆదేశం



వరంగల్ ప్రతినిధి జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 13వ డివిజన్ పరిధిలోని దేశాయిపేట, ఎంహెచ్ నగర్ నందు ఉన్న చెరువు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా ఆమె సందర్శించారు. అమృత్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఇరిగేషన్ అధికారులతో మరియు మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు.చెరువు కట్ట బలోపేతం, విస్తరణతో పాటు చేపడుతున్న ఇతర మౌలిక సదుపాయాల పనులను కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు.అనంతరం చాహత్ వాజ్పాయ్ మాట్లాడుతూ. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనుల వేగాన్ని మరింత పెంచి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. చెరువు బండ్ వెడల్పు పెంపు, బలోపేత పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని స్పష్టం చేశారు.

చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

అభివృద్ధి పనులు పూర్తయితే చెరువు పరిసర ప్రాంతాల సౌందర్యం మెరుగుపడటంతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఇక వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరగా అమలు ప్రక్రియ ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, డీఈ ముజమ్మిల్‌తో పాటు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. చెరువు అభివృద్ధి పనులపై అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందించారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్- జిల్లాకు కేటాయించిన మహిళ సమాఖ్య ఆర్టీసీ బస్సుల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు చేపట్టాలి- ప్రభుత్వ పాఠశాల పునప్రారంభం లోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్‌ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత ప్రధాన లక్ష్యం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో గ్రామ సభలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగభూపాలెం, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 ఇంక్లైన్, 3 ఇంక్లైన్, ప్రశాంతినగర్, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండెపూడి, ఏదుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సింగిరెడ్డిపల్లి, పాత రెడ్డిపాలెం మరియు మణుగూరు మునిసిపాలిటీ, భద్రాచలం గ్రామపంచాయతీలలో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు సెక్షన్లు, మహిళల సంక్షేమ పథకాలు, పోక్సో చట్టం, షీ బాక్స్ వినియోగం, టి సేఫ్ వినియోగం, షీ టీమ్స్ మరియు భరోసా సెంటర్లో పాత్ర, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు పట్ల, రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితిలలో చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు మహిళా భద్రత విభాగం హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, అత్యవసర సేవల నెంబర్ 112 లపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్వాడి ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# "లోటస్ హిల్స్" కుటుంబ సభ్యుల సంక్షేమ కమిటీ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 16వ డివిజన్ పరిధిలోని బోనకల్ రోడ్డులో ఉన్న "లోటస్ హిల్స్" లో శనివారం నిర్వహించిన లోటస్ హిల్స్ కుటుంబ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షునిగా తన్నీరు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అయినాల శ్రీనివాసరావు, కోశాధికారిగా వెంకట్ (లెక్చరర్) ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా బొబ్బా శ్రీనివాసరావు, పాశంగుల రామారావు, కారుమూరి హైమావతిలను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా పత్తిపాక వెంకన్న, వాకా శ్యాంసుందర్ రెడ్డి, జ్యోతి బాసులను నియమించారు.అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈసీ సభ్యులను కూడా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ సభ్యులు లోటస్ హిల్స్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి, పరస్పర సహకారానికి కృషి చేయాలని సమావేశంలో సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు.



# తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీ ఎన్నిక

. అధ్యక్షులుగా ఎస్.శేఖర్. ప్రధాన కార్యదర్శిగా కె కె. రెడ్డి



మంథని, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : టి జి ఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు . ఈ కమిటీలో ముఖ్య సలహాదారులుగా వి.ఐలయ్య ఏ డి సి చైర్మన్ ఏ. రమేష్, అధ్యక్షులుగా ఎస్.శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా కె కె. రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎండి మునీర్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె ఆర్ రావు, కోశాధికారిగా బి. తిరుపతి అలాగే గ్యారేజ్ విభాగంలో ప్రధాన కార్యదర్శి జి కృష్ణ,మహిళా విభాగంలో ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇంతియాజ్ బేగం, వైస్. ప్రెసిడెంట్ ఏ గోపి,సహాయ కార్యదర్శి గా ఎస్ రాజయ్య తోపాటు 40మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . అలాగే కరీంనగర్ విజయం జిల్లా కమిటీలో మంథని డిపోకు చెందిన చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా వి ఐలయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సదానందం, అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్ సదయ్య, మహిళ అసిస్టెంట్ సెక్రటరీగా వి ఏసుమని ని నుయమితులయ్యారు. అనంతరం డిపో మేనేజర్ వద్ద కొత్తగా ఎన్నికైన సభ్యులకు రీజినల్ కమిటీ సభ్యుల సమక్షంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన కమిటీని డిఎం అభినందించారు.

# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి - మధిర మండలం జాలిముడి గ్రామంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం,జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) :ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.శనివారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్‌ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పొరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాంబాబు, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నార్సింగి సర్కిల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని సత్కరించిన క్యాతం అశోక్ యాదవ్



రాజేంద్రనగర్,జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : నార్సింగ్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ తెలిపారు.శనివారం గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు సంధ్యా రాము,జల్లి సాయిరాం మాజీ వార్డు సభ్యులు సునీత ప్రభు,ప్రసాద్ యాదవ్ సర్కిల్ కార్యాలయంలో డీసీని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యాదాన్ స్కాలర్షిప్ అవకాశం

### నాగేపల్లికి చెందిన గుమ్మడి శశాంక్ ఎంపిక



మంథని, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం విద్యాదాన్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్--2026కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సరోజినీ దామోదరన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ స్కాలర్షిప్‌లు అందించబడుతున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎస్.డి. శిబులాల్ కుటుంబం సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీసం 90 శాతం మార్కులు లేదా 9 సీజీపీఏ సాధించి ఉండాలి. దివ్యాంగ విద్యార్థులకు 75 శాతం మార్కులు అర్హతగా నిర్ణయించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా చదువుల కోసం సంవత్సరానికి రూ.10 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. అనంతరం ఉన్నత విద్యలో ప్రతిభ ఆధారంగా సంవత్సరానికి రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక మెరిట్, ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, హౌస్ వెరిఫికేషన్ ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ మే 5 నుంచి ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగుతుందని, ఆన్‌లైన్ పరీక్ష జూలై 5న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, 2026 ఆదాయ ధృవీకరణ పత్రం, అవసరమైతే దివ్యాంగ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత ఈమెయిల్ ఐడీతో సంబంధిత వెబ్‌సైట్ లేదా విద్యాధాన్ యాప్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నమోదు అనంతరం ఈమెయిల్‌కు వచ్చే యాక్టివేషన్ లింక్ ద్వారా అప్లికేషన్ పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది (2024--25) మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి స్వరూప-సమ్మయ్య దంపతుల కుమారుడు గుమ్మడి శశాంక్ ఈ విద్యాదాన్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మి అభినందనలు తెలియజేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వివరాలు ఈమెయిల్ ద్వారానే అందుతాయని, క్రమం తప్పకుండా ఈమెయిల్ చెక్ చేసుకోవాలని తెలిపారు.

## మైలార్దేపల్లి డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : డివిజన్ లో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మైలార్దేవపల్లి డివిజన్లో అధికారులతో కలిసి మైలార్దేవ్పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్,అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య,జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు.కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించారు.స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బృందావన్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి సరఫరా,విధి దీపాల పరిస్థితిపై ఆరా తీశారు.స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ పర్యటనలో జిహెచ్ఎంసి,జలమండలి,విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.



## పెద్ద తూప్రా తండాలోప్రజా పాలన గ్రామసభ

### 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై ప్రజలకు అవగాహన.




రాజేంద్రనగర్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా అధికారులు సహకరించాలని పెద్దతూపర తండా సర్పంచ్ బిఖ్య నాయక్ తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తూప్రా తండాలో శనివారం గ్రామ సర్పంచ్ బిఖ్య నాయక్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

డిపిఓ సురేష్ మోహన్,ఎంపీఓ రమేష్ తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు పేర్కొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం పచ్చదనం మౌలిక వసతుల అభివృద్ధి గ్రామపంచాయతీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలు పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మి,ఉపసర్పంచ్ కేతవత్ గోవిందు,గణేష్,రాము మౌనిక భాస్కర్,శైలజ రామదాస్,బుజ్జి లక్ష్మణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సాయి కిరణ్ గౌడ్



రాజేంద్రనగర్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీగా సాయి కిరణ్ గౌడ్ (పెట్రోల్ సాయి)నియమితులయ్యారు.భారత రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా సాయి కిరణ్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ..తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కొనమల్ల శ్రీనివాస్,చిన్న గండు రాజేందర్,బుచ్చిరెడ్డి,హనుమంతు ముదిరాజ్,వెంకట్ రెడ్డి,రమేష్ రాథోడ్,రమేష్ రాచమల్ల,జీవీపీ సాగర్,శ్రీకాంత్,రజనీకాంత్ రాచమల్ల కార్తీక్,మల్లేష్ మంచాల,మంచర్ల కిట్టు,శేఖర్ రోవన్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి వ్యవసాయ విశ్వవిద్యాలయం 10 లోపు ర్యాంక్ సాధిస్తుంది

### మొత్తం 16 మంది అసోసియేట్ డీన్, డైరక్టర్ లలో 8 మంది ఎస్, సీ, ఎస్టీల నియామకం ఇదే తొలిసారి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి తోనే సామాజికన్యాయం అమలు చేస్తున్నాం రాజేంద్రనగర్, (జర్నలిస్ట్ ఫైల్) : వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధి లోని వివిధ వ్యవసాయ కళాశాలలకి అసోసియేట్ డీన్స్ గా,పరిశోధనా స్థానాల అసోసియేట్ డైరక్టర్లు గా నూతనంగా నియమితులైన ఎస్ సీ,ఎస్ టీ ఫ్యాకల్టీ సభ్యుల అభినందన,సన్మాన సభ రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది.మొత్తం 16 మంది అసోసియేట్ డీన్స్,అసోసియేట్ డైరక్టర్ స్ ఆఫ్ రీసెర్చ్ లో ఎనిమిది మంది ఎస్.సి,ఎస్టీ లే నియమితుల అవడం వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఇదే తొలిసారి అయిన సందర్భంగా విశ్వ విద్యాలయం ఎస్ సీ,ఎస్టీ సెల్,విశ్వ విద్యాలయం బోధన, బోధనేతర ఎస్ సీ,ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య హాజరు అయి రాష్ట్రం నలు మూలల నుంచి హాజరైన ఎస్ సీ, ఎస్టీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల ని ఉద్దేశించి ప్రసంగించారు.తాను బాధ్యత లు చేపట్టి నేటికి 18 నెలల 18 రోజులు అయిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి తోనే తాను విశ్వ విద్యాలయం లో అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతిభ,సామాజిక న్యాయం,సమాన అవకాశాలు కల్పించడం అన్న అంశాల ఆధారంగా నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు.ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదే విధం గా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం వంటి వినూత్న కార్యక్రమాలతో రైతులతో నిత్యం మమేకం అవుతున్నామని వివరించారు.బోధన, బోధన,బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి తోనే ఇన్ని కార్యక్రమాలు చేపట్టగలిగామని అభిప్రాయపడ్డారు.అందరి కృషి వల్లనే గతం లో 37 వ స్థానం లో ఉన్న విశ్వవిద్యాలయం గత ఏడాది 24 వ ర్యాంక్ సాధించిందన్నారు.ఈ ఏడాది 20 లోపు ర్యాంక్ సాధిస్తుందని, 2027లో పది లోపు ర్యాంక్ ని విశ్వవిద్యాలయం సాధిస్తుందని అల్దాస్ జానయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త గా నియమితులైన వారు ఈ అవకాశాలని,అధికారాల్ని నీతి, నిజాయితీ,నిబద్ధత లతో బాధ్యత లని నిర్వర్తించి తెలంగాణా ప్రజల ఆస్తి అయిన ఈ విశ్వ విద్యాలయం ఖ్యాతి ని మరింత పెంచాలని అల్దాస్ జానయ్య పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా రాజ్యాంగ అసలు ప్రతిని అల్దాస్ జానయ్య విడుదల చేశారు.ఎస్ సీ, ఎస్టీ ఉద్యోగులు ఉప కులపతి ని సన్మానించారు.అభినవ అంబేద్కర్ గా అభివర్ణించారు.ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ ఈజీ సిహెచ్ విద్యాసాగర్, రాజేంద్రనగర్ కళాశాల అసోసియేట్ డీన్ సి.నరేంద్ర రెడ్డి,విశ్వ విద్యాలయ అధికారులు, ఎస్ సీ, ఎస్టీ సెల్ ఆఫీసర్ ఇన్ చార్జి ఎం.రాజేశ్వర నాయక్, ఎస్ సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్, ఎస్ ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. బాలాజీ నాయక్,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.పరమేశ్వర్ వందన సమర్పణ చేశారు.

## హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కమిటీ నియామకం

### :డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్.




హఫీజ్ పేట్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కమిటీలో నూతన బాధ్యతలు ప్రకటించడం జరిగిందన్నారు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మారెళ్ల వెంకటేశ్వర్లు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీఉపాధ్యక్షులుగా యేషమ్ రాజు యాదవ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శిగా చుక్క శ్రీను హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా అశ్వినీకి డివిజన్ మహిళా మోర్చా కార్యదర్శిగా హేమలతలు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బీజేపీ డివిజన్ మాజీఅధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ నాయకులు రమణయ్య,సత్యనారాయణ రాజు, డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్లకు చెక్!సర్పంచ్,పంచాయతీ కార్యదర్శికి ఇకనుంచి జాయింట్ చెక్ పవర్

### త్వరలోనే కేబినెట్ లో నిర్ణయం.
### పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు.

హైదరాబాద్, జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దుకానుంది.ఇక ఆ పవర్ సర్పంచ్ గ్రామ కార్యదర్శులకు చెక్ పవర్ రానుంది.దీనిపై ప్రభుత్వం త్వరలోనే అధికారికంగా నిర్ణయం తీసుకోనుంది.ఉప సర్పంచ్లకు చెక్పవర్ స్థానంలో గ్రామకార్యదర్శికి అప్పగిస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకో నున్నారు.పాలనా వ్యవస్థలో ఓ ప్రజాప్రతినిధి,మరొకరు అధికారి జవాబుదారీగా ఉండాలని,అందు కోసమే పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు తీసుకురా వాలని నిర్ణయించినట్టు తెలిసింది.ఉపసర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసి,సర్పంచ్,గ్రామకార్యదర్శి సంతకంతో చెప్పాస్ అయ్యేలా చూడాలని సవరణలు తీసుకురాను న్నారు.అయితే ఉపసర్పంచ్లకు చెక్పవర్ద్వారా ఎదు రవుతున్న సమస్యలను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు.నిధులు ఇంకా కావాలని కొన్ని శాఖలు అడుగుతుండగా,పంచాయతీరాజ్శాఖలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందనే ఉద్దేశంతో వెంటనే ఓకే చెప్పినట్టు తెలిసింది.నిధులు ఖర్చుకావడంలో జాప్యంపై ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు తెలిసింది.చట్టస వరణకు సంబంధించిన నిర్ణయం..త్వరలో జరిగే కేబినెట్ ముందుకొచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.రాజకీయ నిర్ణయం దాదాపు జరిగిందని, అధికారిక ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని చెబుతు న్నారు.ఒకసారి రాజకీయ నిర్ణయం జరిగాక కొంత సమయం తీసుకుంటుందని,అంతే తప్ప వెనక్కి పోవడం ఉండదని అధికారులు ధీమాగా ఉన్నారు.చెక్ పవర్ ఎందుకు?..ఉమ్మడి రాష్ట్రంలో సర్పంచ్ల చెక్పవర్ రద్దు చేయాలనే ప్రతిపాదన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది.ఆ సమయంలో ఈ నిర్ణయంపై పెద్దవి త్తున దుమారం చెలరేగింది.ముఖ్యమంత్రి, మంత్రికి లేని చెక పవర్ కేవలం సర్పంచ్లకు మాత్రమే ఎందుకు అనే చర్చ నడిచింది.ఆ తర్వాత స్వరాష్ట్రం ఏర్పాటుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది.సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్కు చెక్పవర్ ఇచ్చారు.గ్రామకార్యదర్శిని పక్కకు పెట్టారు. దీంతో గ్రామాల్లో కొత్త సమస్యలు మొదలయ్యాయి.పాలనా వ్యవహారం అధికారులకు తలనొప్పిగా గ్రామ పంచాయత మారింది.గత బీఆర్ఎస్ హయాంలో అనేక మంది సర్పంచ్లు తమ గౌరవ వేతనాల చెక్లపై కూడా ఉపసర్పంచ్ల సంతకాలు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్,ఉపసర్పంచ్ రాజకీయ వైరాలతో బిల్లులు పాస్కావడం లేదని, చెక్కులపై సంతకాలు చేయడంలో జాప్యం చేస్తు న్నారని,వారికి నచ్చచెప్పడం అధికారుల నుంచి కావడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఉపసర్పంచ్కు చెక్ పవర్రద్దు చేయాలని, ఇద్దరు ప్రజాప్రతినిధులకూ రద్దు చేయాలని ప్రతిపాదించారు.ఈ నిర్ణయానికి ప్రభుత్వం సైతం ఓకే చెప్పడంతో త్వరలో నిధుల ఖర్చుకు సంబంధించి పరిష్కారం దొరుకుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.ఈ నెల 21న జరుగనున్న నీట్ (యూజీ)-2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్,హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నీట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు.గతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో,ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత,భద్రత,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రశ్నపత్రాల రవాణా,భద్రపరిచే ప్రక్రియ,పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు,విద్యుత్,తాగునీరు,వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీ.ఎస్ సమీక్ష జరిపారు.నిజామాబాద్ తదితర జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని,మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ అద్దె బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని,అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు.మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్ త్వరగా కుట్టించి ఇచ్చేలా చూడాలని సూచించారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ నెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు,డిఆర్డిఓ సాయన్న,డీఎవో వీరస్వామి,పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,నీట్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ,వార్డు సభలు

### తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల
### ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి -- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి
### హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 07 (జర్నలిస్ట్ ఫైల్) : సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను,మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు.వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.పంటల మార్పిడి,సరైన మోతాదులో ఎరువుల వినియోగం,రక్షిత మంచినీటి సరఫరా,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,భూగర్భ జలాల సంరక్షణ,విరివిగా మొక్కల పెంపకం,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ,వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు.పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు




రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున,తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు.ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని,నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.నకిలీ,నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని,అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు,ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు.కాగా వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్,నిజామాబాద్ పట్టణాలు,నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి,బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని,పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు,దోమల వ్యాప్తిని నివారించవచ్చని,తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.తడి,పొడి,శానిటరీ,ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు.ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు,ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు.జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని,వారికి సహకరించాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని,మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు.అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేలా చొరవ చూపాలన్నారు.గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి,మండల ప్రత్యేక అధికారి మధుసూదన్,ఏసీపీ శ్రీనివాస్,డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్,తహసిల్దార్ ప్రశాంత్,స్థానిక అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు ఉండవల్లిలో యోగా కార్యక్రమం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన ఉండవల్లి గుహలు వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉండవల్లి గుహల వద్ద ఉదయం ఆరు గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, యోగా నిర్వాహకులు, అభ్యాసకులు ఇందులో పాల్గొంటున్నారని చెప్పారు. ఉండవల్లి గుహల అందాలు ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.

**13న మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద**

13న మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. రాష్ట్రముఖ్యమంత్రి యోగాతో ఆరోగ్యం నినాదంతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఏ రంగంలో ఉన్న వారైనా యోగా చేయడం ఉత్తమని, ప్రతి ఒక్కరికీ దైనందిన దినచర్య కావాలని సూచించారు. యోగా భౌతిక, మానసిక ఆరోగ్యానికి ప్రతీక అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రమ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ ఉర్దూ కోచింగ్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ ఉర్దూ కోచింగ్ తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసి ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందే విద్యార్థులు రెండవ భాషగా ఉర్దూను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ఉర్దూ భాష మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ భాషను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు విద్యా, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో ఉర్దూ చదవడం ద్వారా మాతృభాష పరిరక్షణతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో కూడా విద్యార్థులు ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ తరగతులు జూన్ 10, 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించనున్నట్లు తెలిపారు. ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్ ద్వారా తరగతుల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని షేక్ నాగూర్‌వలి నిర్వహిస్తున్నారు.

ఆసక్తి ఉన్న విద్యార్థులు ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు షేక్ నాగూర్‌వలి సెల్: 9885139827 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




- మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**బాపట్ల(జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాం సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతం లో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు.

అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ తెలిపారు.

## బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా హాసిని బాధ్యతల స్వీకరణ



**బాపట్ల (జర్నలిస్ట్ ఫైల్ ):** బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా హాసిని ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాసిని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం మున్సిపల్ శాఖ అధికారులతో సమావేశమై పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం : కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** ఆరోగ్య భారతదేశ నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషిలో స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వాములై మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

ఆదివారం కేంద్ర మంత్రి కార్యాలయంలో రెడ్ క్రాస్, రోటరీ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో చేతులు కోల్పోయిన దివ్యాంగులకు ఆధునిక కృత్రిమ చేతులను అమర్చి వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్న రెడ్ క్రాస్, రోటరీ సంస్థల సేవలను మంత్రి అభినందించారు. కృత్రిమ చేతుల అమరికతో దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

రెడ్ క్రాస్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తనిధి కేంద్రాల నిర్వహణ వంటి అనేక రంగాల్లో సేవలు అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రెడ్ క్రాస్ గుంటూరు జిల్లా శాఖకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ పి. రామచంద్ర రాజు మాట్లాడుతూ "చేయూత – హెల్పింగ్ హ్యాండ్స్" ప్రాజెక్టు ద్వారా రోటరీ క్లబ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాల్లో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో అమెరికాకు చెందిన ఎల్.ఎన్.4 హ్యాండ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అధునాతన కృత్రిమ చేతులను దివ్యాంగులకు అందించనున్నట్లు తెలిపారు.

వీటి ద్వారా దివ్యాంగులు స్వతంత్రంగా జీవిస్తూ మెరుగైన జీవన విధానాన్ని కొనసాగించగలరని చెప్పారు.

ఈ సందర్భంగా "చేయూత" పోస్టర్‌ను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆవిష్కరించారు.

కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధి నంబూరు సుబ్బారావు, రెడ్ క్రాస్ సభ్యులు రవిశంకర్, రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్కే జానీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు గుంటూరు పోలీసుల కౌన్సిలింగ్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు గుంటూరు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారితో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు నేర ప్రవృత్తిని విడిచిపెట్టి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.

ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తూ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఇటీవల ఓ వ్యక్తిపై పీడీ యాక్ట్ అమలు చేసి రాజమండ్రి జైలుకు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

జిల్లాలో నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు.

## వినుకొండ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల ముగింపు



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ బద్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.

శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా సమరసత అధ్యక్షులు గజవల్లి నాగ పవన్ కుమార్ బహుమతులను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి షకీలా, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కమలారామ్, రిటైర్డ్ హెచ్‌ఎం భాగవతుల రవి కుమార్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి నాగ పవన్ కుమార్ పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తక పఠనం ప్రాధాన్యత, గ్రంథాలయాల ముఖ్య ఉద్దేశాలు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పుస్తకాలను చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు గుంటూరు జిల్లా పోలీసుల సైకిల్ ర్యాలీ



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గుంటూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైంది. నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్, ఎంటీబీ సెంటర్ మీదుగా సాగిన ర్యాలీ తిరిగి జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుంది.

ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ సంకురయ్యల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వాహనాల వినియోగాన్ని తగ్గించి సైక్లింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు సైకిల్ వినియోగం ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.వి. నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్, రామకృష్ణ రెడ్డి, ఆర్ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత - చెట్లు నాటితేనే భవిష్యత్ తరాలకు భద్రత

- భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** భీమినేని వారి పాలెం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేడికొండూరు మండలంలోని భీమినేని వారి పాలెం గ్రామంలో గోరంట్ల రాంబాబు ఇంటి ఆవరణలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం జరిగింది సమావేశా అనంతరం పర్యావరణ దినోత్సవ సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబడింది. మేడికొండూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు ముఖ్య అతిథిలుగా పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి వ్యక్తి జీవితంలో భాగం కావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల పెంపకం, నీటి సంరక్షణ మరియు ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రతి రైతు, ప్రతి కుటుంబం బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. అలాగే వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంపై తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో రైతులు పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించి, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ముందుకు రావాలని తిరుపతిరావు కోరారు.

ఈ సందర్భంగా వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసమాన వర్షపాతం, భూగర్భ జలాల క్షీణత మరియు కాలుష్యం వంటి సమస్యలు మానవాళికి సవాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని దైవస్వరూపంగా భావించి సంరక్షించే సంప్రదాయం ఉందని, చెట్లు, నదులు మరియు ప్రకృతి సంపదలను కాపాడుకోవడం ద్వారా మాత్రమే రాబోయే తరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగలమని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మిషన్ LiFE (Lifestyle for Environment) స్వచ్ఛ భారత్ అభియాన్, గ్రీన్ ఇండియా మిషన్, నమామి గంగే వంటి కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తోందని వై.వి.సుబ్బారావు తెలిపారు. బిజెపి గుంటూరు జిల్లా కోశాధికారి ఆమతి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షపు నీటి నిల్వ పద్ధతులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ లేకపోతే వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ మరియు మానవ జీవనం తీవ్ర ప్రభావానికి గురవుతాయని హెచ్చరించారు. మేడికొండూరు మండల అధ్యక్షులు షేక్ బాషా మాట్లాడుతూ "ఒక్క చెట్టు -- లక్షల ప్రాణాలకు ఆధారం, ఒక్క సంకల్పం -- పచ్చని భవిష్యత్తుకు మార్గం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని భాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా కార్యదర్శి కృష్ణపాటి నారాయణరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రోశిరెడ్డి, భీమినేని వారి పాలెం గ్రామస్తులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు.

## ఘనంగా వివిఐటియు 'సైకిల్స్ ఆన్ సండే' ర్యాలీ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజలలో శారీరక శ్రమ, ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో, 'ఫిట్ ఇండియా' పిలుపు మేరకు వివిఐటి (వి వి ఐ టి యు ) విశ్వవిద్యాలయం నిర్వహించిన 'సైకిల్స్ ఆన్ సండే' ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ ర్యాలీని వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం నుండి గుజ్జనగుండ్ల వద్ద గల వివిఐటి కార్యాలయం వరకు సుమారు పది కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, గుంటూరు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వివిఐటి ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిఐటి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు, యువత ఆదివారాల్లో సాధ్యమైనంత వరకు సైకిళ్లను వినియోగించేలా అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) అధికారి అఫ్రోజ్ ఖాన్, వివిఐటియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. అరుణ్ కుమార్, ఎన్‌సీసీ సంధానకర్త కెప్టెన్ సయ్యద్ బిబన్ బాషా, ఎన్ఎస్ఎస్ సంధానకర్త డాక్టర్ భక్త సింగ్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పేపర్ క్రాఫ్ట్ విజేతలకు బహుమతుల ప్రదానం



**పోరుమామిళ్ల (జర్నలిస్ట్ ఫైల్ ):** ఏప్రిల్ నెల 28 నుండి జూన్ 6 వరకు 40 రోజుల పాటు పోరుమామిళ్ల గ్రంథాలయంలో జరిగిన సమ్మర్ క్యాంపులో లైబ్రేరియన్ అఫ్రిది యు టి యఫ్ నాయకులు చెన్నయ్య ఆధ్వర్యంలో వేడుకలు శనివారం ఘనంగా ముగిసాయి. సమ్మర్ క్యాంపులో జూన్ 4 వ తేదీ లైబ్రేరియన్ ఆఫ్రిది మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి ల ఆధ్వర్యంలో పేపర్ క్రాఫ్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పేపర్ క్రాఫ్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు యు టి యఫ్ చెన్నయ్య బహుమతులు పంపిణీ చేశారు . 40 రోజులపాటు విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి వినోదం విజ్ఞానం పొందడం హర్షనీయమన్నారు. సెలవు దినాలలో సైతం విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదవాలన్నారు . లైబ్రేరియన్ ఆఫ్రిది మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించిన చెన్నయ్య , విశ్రాంత ఏడిఓ ఏ .వెంకటస్వామి ,సంఘ సేవకులు చంద్రశేఖర ఆచారి సేవలను ప్రశంసించారు . జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపును హాజరైన విద్యార్థులకు ఆర్పీల సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు ఆలమరి వెంకటస్వామి ,ఖదీర్ భాష ,రమణయ్య ,సుబ్బారావు ,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లి గుహల వద్ద సోమవారం మహా యోగా



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర – 2026" కార్యక్రమంలో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకు ఉండవల్లి గుహల వద్ద మహా యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష తెలిపారు. ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ అలీమ్ భాష కోరారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## మార్కాపురం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా పి.వి. కృష్ణారావు బాధ్యతల స్వీకరణ



○ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పీవీఎన్ మాధవ్ ఆకాంక్ష

**మార్కాపురం (జర్నలిస్ట్ ఫైల్) :** మార్కాపురం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా పి.వి. కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ, సంస్థాగత బలోపేతం దిశగా ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని ఆకాంక్షించారు.

మార్కాపురం జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేసేలా జిల్లా నాయకత్వం పనిచేయాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన పి.వి. కృష్ణారావు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో మార్కాపురం జిల్లాలో బీజేపీని మరింత పటిష్టం చేస్తానని చెప్పారు.

## పాఠశాలల పునఃప్రారంభ తేదీని జూన్ 15కు వాయిదా వేయాలి



○ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో అధిక ఎండ వేడిమి, ఉక్కపోత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల ఆరోగ్యం, భద్రత కోసం పాఠశాలల పునఃప్రారంభ తేదీని జూన్ 12 నుంచి జూన్ 15కు మార్చాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలల రీఓపెనింగ్ తేదీని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో కూడా పాఠశాలల పునఃప్రారంభ తేదీని జూన్ 12 నుంచి జూన్ 15కు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

పాఠశాలల పని దినాల సంఖ్యపై ఎలాంటి షరతులు విధించకుండా పునఃప్రారంభ తేదీ మార్పు చేయాలని ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## టెట్ అర్హత మార్కులను అందరికీ ఒకే విధంగా సవరించాలి: ఆర్.జే.యు.పీ డిమాండ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఉత్తీర్ణత అర్హత మార్కులను అన్ని కేటగిరీల వారికి ఒకే విధంగా సవరించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ (ఆర్. జే. యు. పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. షరీఫ్ కోరారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని, అన్ని కేటగిరీలకు పాస్ మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం 150 మార్కులకు ఓసీ అభ్యర్థులకు 90, బీసీలకు 75, ఎస్సీలకు 60 మార్కులను ఉత్తీర్ణత ప్రమాణంగా నిర్ణయించారని తెలిపారు.

డిపార్ట్‌మెంటల్ పరీక్షల్లో అన్ని కేటగిరీల వారికి 40 మార్కులే పాస్ మార్కులుగా ఉన్నాయని, టెట్‌లో మాత్రం వేర్వేరు ప్రమాణాలు ఉండటం సరికాదన్నారు. ఒకే పాఠశాలలో టెట్ రాసిన ఉపాధ్యాయుల్లో రిజర్వుడ్ కేటగిరీకి చెందిన వారికి తక్కువ మార్కులు వచ్చినా ఉత్తీర్ణత సాధించి, ఎక్కువ మార్కులు వచ్చిన ఓసీ అభ్యర్థి ఫెయిల్ కావడం సమంజసం కాదని పేర్కొన్నారు.

టెట్ అర్హత మార్కులను కనీసం 60 మార్కులుగా అందరికీ ఒకే విధంగా సవరించాలని షరీఫ్ కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు బోధిస్తున్న సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రత్యేక టెట్‌ను సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం: ఉద్యోగ సంఘాలు

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో నెలకొన్న ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం, సంస్థ పరిరక్షణ లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి.

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జూన్ 8న వివిధ ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా ప్రవేశపెట్టనున్న విద్యుత్ బస్సుల ప్రభావం, ఆర్టీసీ భవిష్యత్తు, ఉద్యోగుల సంక్షేమం, ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు.

ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) రాష్ట్ర అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పి. వి. రమణారెడ్డి, జి. వి. నరసయ్య మాట్లాడుతూ ప్రైవేట్ విద్యుత్ బస్సుల విధానం వల్ల ప్రజారవాణా వ్యవస్థ, ఆర్టీసీ మనుగడ, ఉద్యోగుల భవిష్యత్తుపై ప్రభావం ఉంటుందని తెలిపారు.

పిటిడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణ, భవిష్యత్ ఉమ్మడి ఉద్యమ ప్రణాళికపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఆర్టీసీలోని అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఏర్పాటు అంశంపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల సాధన, ప్రజారవాణా బలోపేతం, సంస్థ అభివృద్ధి లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జూన్ 9న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే మీడియా సమావేశంలో వెల్లడిస్తామని నాయకులు తెలిపారు.

# మాతృభాష 'తల్లిపాలు' లాంటిది.. ఆంగ్ల భాష 'పోతపాలు' లాంటిది : మంత్రి దుర్గేష్

○ రాజమహేంద్రవరంలో ఘనంగా 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంస్కృతిక శాఖ మంత్రి దుర్గేష్

○ తెలుగు భాషా వికాసానికి చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తాం.. త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామని, నంది అవార్డులు అందిస్తామని వెల్లడి



**రాజమహేంద్రవరం (జర్నలిస్ట్ ఫైల్) :** రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల ముగింపు వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూన్ 6, 7 తేదీల్లో జరిగిన ఈ తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల సమ్మేళనం, సాహితీ సదస్సులు మరియు జానపద కళా ప్రదర్శనలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న కవులు, రచయితలకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కళాభివందనాలు తెలిపారు.

ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మాతృభాష ప్రాధాన్యతను వివరిస్తూ ఒక చక్కని ఉదాహరణ ఇచ్చారు. "తల్లి పాలు తాగి పెరిగిన పిల్లవాడికి, పోతపాలు తాగిన పిల్లలకు ఎలాగైతే తేడా ఉంటుందో.. మాతృభాషలో చదివిన వారికి, ఆంగ్లంలో చదివిన వారికి అంతే తేడా ఉంటుంది" అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ క్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఆంగ్ల భాష, జాతీయ భాష హిందీలకు పెద్దపీట వేస్తూనే.. ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని తప్పనిసరి చేసిందని స్పష్టం చేశారు. మాతృభాషలో చదవడం, రాయడం, మాట్లాడటం వస్తే మిగతా ఏ భాషనైనా సులభంగా నేర్చుకోవచ్చని ఆయన అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని, ప్రపంచవ్యాప్తంగా దానికి ఉన్న ఖ్యాతిని ఇతర భాషల వారు మెచ్చుకున్న విధానాన్ని మంత్రి వివరించారు. తమిళ వాంగ్మయంలో సైతం తెలుగు భాషకున్న ప్రత్యేకతను గుర్తు చేస్తూ.. అందుకే తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని పిలుచుకుంటారని అన్నారు. తెలుగువారికే సొంతమైన పద్యనాటకం, అష్టావధానం, శతావధానం, సహస్రావధానం వంటి ప్రక్రియలు మరే ఇతర ప్రాంతంలోనూ లేవని, ఆయా కవుల సమయస్ఫూర్తి, ప్రతిభ అనన్యసామాన్యమైనవని కొనియాడారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కూచిపూడి నృత్యం మన సంస్కృతికి చిహ్నమని, చిన్నారుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. కందుకూరి వీరేశలింగం పంతులు, చిలకమర్తి లక్ష్మీనర్సింహం తదితర ఎందరో మహానుభావులను కన్న నేల రాజమండ్రి అని, ఈ గడ్డకు అపారమైన కళా, సాంస్కృతిక వైభవం ఉందన్నారు. సమాజాన్ని, ప్రజలను చైతన్యపరిచిన మహనీయులను ఇటువంటి సభల్లో స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా భాషా వికాసం కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్న నిర్వాహకులు, మాజీ ఎమ్మెల్సీ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, కేవీవీ సత్యనారాయణ రాజు(చైతన్యరాజు)ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రభుత్వ పరంగా అండగా ఉంటాం -- త్వరలోనే నంది నాటకోత్సవాలు**

తెలుగు భాషను ముందుకు తీసుకెళ్లేందుకు, భాషా పరరంపరను కాపాడేందుకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. నేటి తరానికి తెలుగు భాషలోని మమకారాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. స్పష్టమైన కార్యాచరణతో తెలుగు భాషా వికాసానికి ప్రాతిపదికను సిద్ధం చేసి, దానికి చట్టబద్ధత కల్పించేలా అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని 'తెలుగు భాషా దినోత్సవాన్ని' అత్యంత వైభవంగా నిర్వహించామని.. క్రోధినామ, పరాభవ నామ ఉగాది వేడుకల సాక్షిగా వందలాది మంది ప్రముఖులకు 'కళారత్న', 'ఉగాది పురస్కారాలు' అందించి కళాకారుల గుండెల్లో ఆనందం నింపామని గుర్తు చేశారు. అలాగే గురజాడ అప్పారావుల జయంతి, వర్ధంతి, గుర్రం జాషువా, శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని.. రాబోయే రోజుల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా 'నంది నాటకోత్సవాలు' నిర్వహిస్తామని, నంది అవార్డులను అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ సగర్వంగా ప్రకటించారు. తెలుగు భాష అజరామరంగా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

## గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





○ పిన్నదరిలో నూతన బోరు ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం (జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వై. సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పిన్నదరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ బోరు ద్వారా ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందుతుందని పేర్కొన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో తాగునీటి సౌకర్యాలు, రహదారులు, పారిశుద్ధ్య వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## నెల్లూరు 'జనసేన'లో భారీ ప్రక్షాళన: కమిటీలన్నీ రద్దు



**నెల్లూరు(జర్నలిస్ట్ ఫైల్) :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ కమిటీలను రద్దు చేస్తూ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లా నాయకుల్లో క్రమశిక్షణ లోపించడం, పార్టీ విధి విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు కార్యకర్తలు, మద్దతుదారుల నుంచి అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జనసేన సిద్ధాంతాలు, విధానాలకు ఆకర్షితులై పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలు జిల్లా నాయకత్వ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నాయకుల మధ్య విభేదాలు, క్రమశిక్షణ రాహిత్యం కారణంగా కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న వారితో పాటు కమిటీలలోని సభ్యులందరినీ బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని రద్దు చేసినట్లు గుర్తు చేసిన పవన్ కళ్యాణ్, అదే తరహా నిర్ణయాన్ని ఇప్పుడు నెల్లూరు జిల్లా విషయంలో కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త కమిటీ నియామకం జరిగే వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు.

## రూ.6.7 కోట్లతో అనంతవరప్పాడు రహదారి నిర్మాణానికి శ్రీకారం

○ ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని ఆదేశం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల విజ్ఞప్తికి పరిష్కారం లభించింది. అనంతవరప్పాడు గ్రామంలో సీఆర్‌డీఏ నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

ఎన్‌హెచ్-16 సర్వీస్ రోడ్డు నుంచి అనంతవరప్పాడు వరకు నిర్మించనున్న 3.5 కిలోమీటర్ల రహదారికి రూ. 6.7 కోట్ల నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ రహదారి కోసం చాలా కాలంగా విజ్ఞప్తులు చేస్తున్నారని, వారి సమస్యను పరిగణనలోకి తీసుకుని పనులకు ఆమోదం లభించిందని తెలిపారు.

సీఆర్‌డీఏ పరిధిలో ప్రాంతం ఉండటంతో అవసరమైన నిధులు సమకూరాయని, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనులను ఆరు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో రహదారి నిర్మాణం చేపట్టి కనీసం ఐదు నుంచి ఏడు సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులపై గ్రామ ప్రజలు కూడా పర్యవేక్షణ చేసి సహకరించాలని కోరారు.

రహదారితో పాటు గ్రామంలో ఉన్న ఇతర సమస్యలపై కూడా దృష్టి సారిస్తామని పెమ్మసాని తెలిపారు. ఎస్సీ కాలనీల్లో డ్రైనేజీ సదుపాయాలు, గుంటూరు ఛానల్‌లోకి మురుగునీరు చేరుతున్న సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకుంటున్నామని, గుంటూరు ఛానల్ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించడం సాధ్యం కాకపోయినా, ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతామని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల మురళీ మోహన్ (వాసు), మండల అధ్యక్షుడు మర్రి సాంబశివరావు, మాజీ మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ బాబు నామినేషన్ నేడు



○ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ బాబు సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నామినేషన్ కార్యక్రమం ఉదయం 9 గంటలకు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి చేరుకోవడంతో ప్రారంభం కానుంది. అనంతరం మంగళగిరిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్నారు. ఉదయం 9.30 గంటలకు అమరావతిలోని టీటీడీ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 9.50 గంటలకు ఆలయం నుంచి సైకిల్ ర్యాలీ ప్రారంభం కానుంది. ఈ ర్యాలీ మండడం వరకు కొనసాగనుంది. ఉదయం 10.10 గంటలకు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వెలగపూడిలోని అసెంబ్లీకి చేరుకోనున్నారు. ఉదయం 10.30 గంటలకు సానా సతీష్ బాబు నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. నామినేషన్ అనంతరం ఉదయం 10.45 గంటలకు మీడియాతో మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# పీఆర్సీ కమిషనర్‌ను వెంటనే నియమించాలి... ఐఆర్ ప్రకటించాలి

○ ఉద్యోగుల ప్రయోజనాల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలి: బొప్పరాజు, పలిశెట్టి



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, అవసరమైతే హక్కుల సాధన కోసం ఉద్యోగులంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్ రావు పిలుపునిచ్చారు.

పెరుగుతున్న ధరలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఉద్యోగ కుటుంబాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని వారు పేర్కొన్నారు. 12వ పీఆర్సీ కమిషనర్‌ను వెంటనే నియమించి, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఆదివారం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా చైర్మన్లు, ప్రధాన కార్యదర్శులు, మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు. పీఆర్సీ అమలు, ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిలపై విస్తృతంగా చర్చించారు.

1.7.2023 నుంచి అమలు కావాల్సిన 12వ పీఆర్సీ ప్రయోజనాలు ఇప్పటికీ అందకపోవడం పట్ల సమావేశంలో నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో నియమించిన పీఆర్సీ కమిషనర్ రాజీనామా చేసిన తర్వాత కొత్త కమిషనర్ నియామకం జరగకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

**ఐఆర్ ప్రకటించాలని డిమాండ్**

పీఆర్సీ కమిషనర్లు సకాలంలో నివేదికలు ఇవ్వలేని పరిస్థితుల్లో గత ప్రభుత్వాలు మధ్యంతర భృతి ప్రకటించిన సంప్రదాయం ఉందని నాయకులు గుర్తుచేశారు. తెలంగాణలో ఉద్యోగులకు ఐఆర్ చెల్లిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం అందలేదని తెలిపారు.

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చించి ఆర్థిక అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటివరకు వేచి చూశామని తెలిపారు. అయితే పీఆర్సీ కమిషనర్ నియామకం, ఐఆర్ ప్రకటనపై ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. ఉద్యోగుల ప్రయోజనాల కోసం కార్యాచరణ రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ మార్కెట్ ధరలు పెరుగుతున్న పరిస్థితుల్లో ఉద్యోగులకు వెంటనే పే రివిజన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా సరెండర్ లీవ్ చెల్లింపులు జరగడం లేదని, డీఏ బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను పే స్లిప్‌లలో చూపించి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏపీ జేఏసీ అమరావతి అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, మహిళా విభాగం నాయకులు పారె లక్ష్మి, పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సమావేశంలో పలు తీర్మానాలు**

12వ పీఆర్సీ కమిషనర్‌ను వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తీర్మానించారు. రిటైర్డ్ ఉద్యోగుల అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరారు.

ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్‌గా టీవీ ఫణి పేర్రాజును, కన్వీనర్‌గా పలిశెట్టి దామోదర్ రావును నియమించారు.

ఏపీఎస్‌ఆర్టీసీలో విద్యుత్ బస్సులను స్వాగతిస్తూనే ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ డీఏలు, సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని తీర్మానించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని లేదా మిగిలిన శనివారాల్లో వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించాలని, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా సమావేశం తీర్మానించింది.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467